## • మత్స్యావతారంలో లక్ష్మీనారసింహుడు



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. సోమవారం స్వామివారు మత్స్యావతారంలో భక్తులకు దర్శమిచ్చారు. శేష వాహనుడిపై తిరు మాఢవీధుల్లో ఊరేగారు. మంగళవారం స్వామివారు వటపత్రశాయి అవతారంలో భక్తులను దర్శనమివ్వనున్నారు. రాత్రి హంస వాహన సేవ జరుగుతుంది. –యాదగిరిగుట్ట



జనగామ జిల్లా దేవరుప్పులలో పంట పొలాలను పరిశీలించి అక్కడి నుంచే సాగునీటి అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



అమెరికాలో తన ఇంట్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

## మాజీ మంత్రి పంటపొలాల్లో.. ఇన్‌చార్జి మంత్రి విదేశాల్లో..

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో కరువు విళయతాండవం చేస్తున్నది. ఓ వైపు దేవాదుల నీరు, మరోవైపు ఎస్సారెస్పీ నీరు అందక యాసంగి పంట పొలాలు ఎండుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎండిన పొలాలను నిత్యం పరిశీలిస్తూ అన్నదాతల కష్టాలు తెలుసుకుంటున్నారు. రైతులకు ధైర్యం చెప్తున్నారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడుతూ పంటలు ఎండుతున్నాయని, రైతులు ఆగమవుతున్నారని, కాలువల్లోకి నీరు వదలాలని ప్రాధేయపడుతున్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో రైతులకు అండగా నిలిచి, అధికారులను ఆదేశించి పొలాలకు నీరు వదిలి వారిని ఆదుకోవాల్సిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అమెరికా పర్యటనలో ఉండటం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. – దేవరుప్పుల


